సాక్షి

# మెట్రోరైల్‌కు రైల్వే సేఫ్టీ ఎక్సలెన్సీ అవార్డు

సాక్షి, సిటీబ్యూరో: ఎల్‌అండ్‌టీ హైదరాబాద్ మెట్రో రైల్‌కు ప్రతిష్టాత్మక రైల్వే సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఈ నెల 13వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన ఎకనమిక్ టైమ్స్ ఇన్‌ఫ్రా రైల్ షో–2025లో ఈ అవార్డు దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలతో మెట్రో రైళ్లకు ప్రతిసంవత్సరం ఈ అవార్డును అందజేస్తారు. హైదరాబాద్ మెట్రోరైల్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం సంతోషదాయకమని, ఈ గుర్తింపు గొప్పమైలురాయి వంటిదని అధికారులు పేర్కొన్నారు.సురక్షితమైన, విశ్వసనీయమైన, ప్రపంచ స్థాయి అర్బన్ ట్రాన్సిట్ సొల్యూషన్స్‌ను అందించడంపై సంస్థకు గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుందన్నారు.' ఈ అవార్డు తాము సాధించిన విజయాలకు గుర్తింపు మాత్రమే కాదని, అర్బన్ మొబిలిటీ భవిష్యత్తును మరింతగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతను సైతం గుర్తుచేస్తుందని ఎల్‌అండ్‌టీ మెట్రో రైల్ ఎండీ, సీఈవో కేవీబీరెడ్డి తెలిపారు. ''ఫ్యూచర్ ఆఫ్ అర్బన్ రైల్ అండ్ స్మార్ట్ స్టేషన్స్ – ట్రాన్స్‌ఫార్మింగ్ అర్బన్ మొబిలిటీ'' అనే అంశంపై జరిగిన ప్యానెల్ డిస్కషన్‌లో ఆయన తన అనుభవాలను,రాబోయే తరం ట్రాన్సిట్‌కి సంబంధించి ఎల్‌అండ్‌టీ విజన్‌ను వివరించారు.